సాక్షి
అనంతపురం
ఆదివారం । 9 । జూలై । 2023



చీనీ టన్ను రూ.22 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.22 వేలు పలికాయి. మార్కెట్‌కు 837 టన్నుల కాయలు అమ్మకానికి వచ్చాయి.



జేసీ సోదరులది దొంగ బతుకు

జేసీ సోదరులది దొంగ బతుకని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు. వారికి దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకు మేలు చేయడం తెలియదన్నారు.

8లో

గరిష్టం/కనిష్టం
35.5°/22.7°

జిల్లా అంతటా శనివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గాయి. గాలివేగం పెరిగింది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షాలు పడ్డాయి. నైరుతి దిశగా గాలులు గంటకు 8 నుంచి 12 కిలోమీటర్ల వేగంతో వీచాయి.

న్యూస్‌రీల్

వైఎస్సార్‌సీపీలోకి బీసీ నాగరాజు



బీసీ నాగరాజుకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సీఎం జగన్, చిత్రంలో మంత్రి పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కళ్యాణదుర్గం: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాయలసీమ డెవలప్‌మెంట్ ఫోరం కన్వీనర్, 93 బీసీ కులాల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు పోతుల నాగరాజు అలియాస్ బీసీ నాగరాజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం కళ్యాణదుర్గం పర్యటనకు వచ్చిన సీఎంను కలిసి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బీసీ నాగరాజు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కండువా కప్పి నాగరాజును సీఎం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తోందన్నారు. వెనుకబడిన కులాలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని అన్నారు.

తుంగభద్రకు వరద షురూ..



బొమ్మనహాళ్: తుంగభద్ర జలాశయానికి వరద ప్రారంభమైంది. కర్ణాటకలో ఎగువన ఉన్న తుంగ నది నుంచి జలాశయానికి ఇన్‌ఫ్లో స్వల్పంగా పెరుగుతోంది. తుంగ నది నుంచి శనివారం 16 వేల క్యూసెక్కులు డ్యాంకు విడుదల చేశారు. ప్రస్తుతం డ్యాంలో 1576.72 అడుగుల నీటి మట్టం వద్ద 3.081 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. 274 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంటే 252 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో ఉంది. మరో రెండురోజుల్లో డ్యాంలోకి భారీగా వరద చేరే అవకాశం ఉందని బోర్డు అధికారులు తెలిపారు.

'అనంత'లో పూర్తికాని పీఎం కిసాన్ ఈ-కేవైసీ

- ఉమ్మడి జిల్లా పరిధిలో 86 వేల అకౌంట్లు పెండింగ్

అనంతపురం అగ్రికల్చర్: ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన (పీఎం–కిసాన్) కింద ఏటా రైతులకు మూడు విడతల్లో రూ.6 వేలు జమ కావాలంటే ఇక నుంచి ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్ (ఈ–కేవైసీ) తప్పనిసరి చేశారు. దీంతో ఏడాది నుంచి ఈ–కేవైసీ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సర్కారు వైఎస్సార్ రైతు భరోసా కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి విడతగా ఓవరాల్‌గా 14వ విడత కింద అర్హత కలిగిన ప్రతి రైతుకూ ఖరీఫ్‌కు పెట్టుబడిసాయంగా రూ.5,500 ప్రకారం జమ చేశారు. దీంతో పాటు పీఎం కిసాన్ కిందరూ.2 వేలు జమ కావాల్సి ఉంది. అయితే ఈ–కేవైసీని తప్పనిసరి చేస్తూ అందుకోసం మరోసారి గడువు పొడిగించింది. కానీ... వ్యవసాయశాఖ అధికారులు మాత్రం ఈ–కేవైసీ చేయించడంపై పెద్దగా శ్రద్ధ పెట్టకపోవడంతో పూర్తి కాలేదు. పెండింగ్ జాబితాలో ఏకంగా 86 వేల అకౌంట్లతో రాష్ట్రంలో ఉమ్మడి అనంతపురం జిల్లా మొదటి స్థానంలో ఉండటం గమనార్హం. అందులో అనంతపురం జిల్లాలో 38 వేల అకౌంట్లు, శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో 48 వేల అకౌంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ–కేవైసీ పెండింగ్ జాబితా ఆర్‌బీకేల వారీగా అందుబాటులో ఉన్నా... క్షేత్రస్థాయిలో కొందరు అధికారులు రైతుల్లో అవగాహన కల్పించలేని పరిస్థితి నెలకొంది. నెలాఖరులోపు ఈ–కేవైసీ పూర్తి కాకపోతే పీఎం కిసాన్ కింద ఏటా వస్తున్న రూ.6 వేలు కట్ కావడంతో పాటు ముున్ముందు వైఎస్సార్ భరోసా కింద ఇచ్చే రూ.7,500 కూడా నిలిచిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. ఇప్పటికైనా ఈకైవైసీపై ప్రత్యేకదృష్టి సారించి నెలాఖరులోపు పూర్తీ చేస్తే రైతులకు వెసులుబాటు లభిస్తుందని చెబుతున్నారు.

దుర్గం.. జనకెరటం

- అన్ని దారులూ కళ్యాణదుర్గం వైపే
- కిక్కిరిసిన రోడ్లు, సభాప్రాంగణం
- ప్రతిధ్వనించిన జై జగన్ నినాదం
- భైరవానితిప్ప ప్రాజెక్టుకు నిధుల కేటాయింపు
- భూ నిర్వాసితులకు రెండు రోజుల్లోపు పరిహారం జమ



కళ్యాణదుర్గంలో రైతు దినోత్సవానికి హాజరైన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం/కళ్యాణదుర్గం: సీఎం వైఎస్ జగన్ రాకతో కళ్యాణదుర్గం జనసంద్రంగా మారిపోయింది. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని శనివారం కళ్యాణదుర్గంలో రైతు దినోత్సవం నిర్వహించారు. ఇదే వేదిక నుంచి ఖరీఫ్–2022లో పంటలు నష్టపోయిన రైతుల బ్యాంకు ఖాతాలకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద పరిహారం జమ చేసే కార్యక్రమాన్ని సీఎం బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఉమ్మడి అనంతపురం జిల్లా నలుమూలల నుంచి అన్నదాతలు తరలివచ్చారు. అక్కచెల్లెమ్మలు సైతం అధిక సంఖ్యలో విచ్చేశారు. అన్ని దారులూ దుర్గం వైపే సాగాయి. సభాప్రాంగణంలో మహిళలు, రైతుల గ్యాలరీలు నిండిపోయి, బయటి వైపు మూడింతల జనం రోడ్లపై బారులుదీరారు. ప్రత్యక్షంగానూ, ఎల్‌ఈడీ స్క్రీన్లపైన అభిమాన నేతను చూసి ఈలలు, కేకలతో హోరెత్తించారు. జై జగన్ నినాదాలతో పరిసర ప్రాంతాలు ప్రతిధ్వనించాయి.

ఘన స్వాగతం..

పుట్టపర్తి నుంచి ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో కళ్యాణదుర్గంలోని మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషశ్రీచరణ్, కలెక్టర్ ఎం.గౌతమి, డీఐజీ ఆర్.ఎస్.అమ్మిరెడ్డి, ఎస్పీ కంచి శ్రీనివాస రావు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, సహాయ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సీఎం వెంట జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి వచ్చారు. బహిరంగ సభావేదికపై ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి సీఎం నివాళులర్పించి కార్యక్రమం ప్రారంభించారు. ఇదిలా ఉంటే ప్రకృతి సహకరించడంతో చల్లని వాతావరణంలో కార్యక్రమం విజయవంతమైంది. సీఎం ప్రసంగం ఆద్యంతం జనం ఆసక్తిగా విన్నారు.

- వేదికపై మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాని గోవర్ధనరెడ్డి, ఉషశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, వై.వెంకట్రామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వ్యవసాయశాఖ కమిషనర్ హరికిరణ్, రాష్ట్ర వ్యవసాయ మిషన్ ఉపాధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి, కలెక్టర్ ఎం.గౌతమి, ఎస్పీ కె.శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు వై.విశ్వేశ్వరరెడ్డి, బి.గురునాథరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఏపీ నాటకఅకాడమీ చైర్‌పర్సన్ రాగే హరిత, వక్ఫ్‌బోర్డ్ జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం ఉమాదేవి, కళ్యాణదుర్గం ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి ఆశీనులయ్యారు.

జిల్లాకు రూ.213 కోట్ల పంటల బీమా..

జిల్లాలో ఖరీఫ్–2022లో పంటలు నష్టపోయిన 1.37 లక్షల మంది రైతులకు వైఎస్సార్ ఉచిత పంటల బీమా కింద రూ.213 కోట్ల పరిహారం విడుదలైందని కలెక్టర్ గౌతమి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందన్నారు. రైతుకు ప్రతి అడుగులోనూ సాయం అందిస్తోందన్నారు. గడిచిన నాలుగేళ్లలో వివిధ పథకాల కింద జిల్లాలోని రైతులకు రూ.2,874 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ అయ్యిందన్నారు.

ఆత్మీయ వీడ్కోలు..

సీఎం జగన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. కార్యక్రమం పూర్తయ్యాక సీఎంకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, వివిధ సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాలు స్వీకరిస్తూ సీఎం ముందుకు సాగారు.

ఇక.. చకచకా బీటీపీ పనులు

భైరవానితిప్ప ప్రాజెక్ట్ (బీటీపీ) కోసం సేకరించిన 1,407 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు రూ.208 కోట్ల పరిహారం విడుదల చేస్తున్నట్లు కళ్యాణదుర్గం బహిరంగసభలో సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. రెండు రోజుల్లోపు రైతుల బ్యాంకు ఖాతాలకు పరిహారం జమ అవుతుందన్నారు. ఇకపై పనులు చకచకా సాగనున్నాయన్నారు. మంత్రి ఉషశ్రీచరణ్ ప్రతిపాదించిన మేరకు కళ్యాణదుర్గం, ఉరవకొండ, రాయదుర్గం నియోజకవర్గాల జీవనాడి అయిన భైరవానితిప్ప ప్రాజెక్ట్ (బీటీపీ) పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం జగన్ ప్రకటించగానే ఒక్కసారిగా రైతుల కరతాళ ధ్వనులతో సభ మార్మోగింది. థ్యాంక్యూ సీఎం సర్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే కళ్యాణదుర్గంలో నాయీబ్రాహ్మణులు, శాలివాహనులు, బసవేశ్వర లింగాయత్‌లకు కమ్యూనిటీ భవనాల మంజూరుకు సీఎం హామీ ఇచ్చారు. ముస్లింల పవిత్ర స్థలమైన ఈద్గా నిర్మాణం చేపడుతామని, కళ్యాణదుర్గంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని ప్రకటించారు. కుందుర్పిలో బీసీ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి రూ.25 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

రైతును రారాజు చేస్తున్న జగన్



మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీచరణ్

రైతే దేశానికి వెన్నెముక అని, రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందని సీఎం వైఎస్ జగన్ నమ్మి అనేక పథకాలు అమలు చేస్తున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. రైతు భరోసా కేంద్రాలు, అగ్రిల్యాబ్, ఉచిత బోర్లు, వ్యవసాయానికి తొమ్మిది గంటల విద్యుత్ తదితర వ్యవసాయ సేవలు చెంతకే చేర్చారన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు రైతులకు వివిధ పథకాలు, కార్యక్రమాల కింద రూ.1,70,764 కోట్లు వెచ్చించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి రైతును రాజుగా చూడాలనుకుంటే.. జగన్ అదే రైతును రారాజుగా చూడాలని పరితపిస్తున్నారని అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మారుస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో ఓ వైపు కరువు, మరోవైపు తుపాన్ వంటి ప్రకృతి విపత్తు వెంటాడితే.. జగన్ సీఎం అయ్యాక వాతావరణం కూడా అనుకూలించడంతో రైతులు ఆనందంగా వ్యవసాయం చేసుకోగలుగుతున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఏమి అవసరమో తెలుసుకుని పథకాలు అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. జిల్లా సస్యశ్యామలంగా మారుతోందన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా లేకపోయినా.. రైతు జీవించినంత కాలం ఆయన చేసిన మేలు గుర్తుంటుందని అన్నారు. 'అడిగితేనే అమ్మ అన్నం పెడుతుంది.. దున్నితేనే భూమి పండుతుంది. అడగకుండానే అన్నీ సమకూర్చే దైవం జగన్. తెలుగుజాతి గర్వపడేలా, ప్రతిపక్షాలు కుళ్లుకునేలా, అధికారులు స్ఫూర్తిపొందేలా, మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు సిగ్గుపడేలా రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తీసుకొచ్చారు. జగనన్న అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న పోషణ తదితర ఎన్నో బృహత్తర పథకాలు అమలు చేసి దేశానికే జగనన్న దిక్సూచిగా మారారు' అని కొనియాడారు. ఊపిరి ఉన్నంత వరకు తాను, చరణ్ రుణపడి ఉంటామని ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు.

పచ్చమీడియాలో తప్పుడు రాతలు

జగన్ జనరంజక పాలనను ఓర్వలేక ప్రతిపక్ష టీడీపీ నేతలు పచ్చమీడియాలో తప్పుడు కథనాలు రాయిస్తున్నారని, మరోవైపు యువగళం పేరుతో నారా లోకేష్ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని, ఇంకో వైపు జెండా.. ఎజెండా లేని పవన్ కళ్యాణ్ చంద్రబాబు డైరెక్షన్‌లో డ్రామాలు ఆడుతున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ మండిపడ్డారు. జగనన్నకు వస్తున్న ప్రజాదరణ చూసి ప్రతిపక్ష హోదా వస్తుందో రాదోనని టీడీపీ అధినేత ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నాడన్నారు. బస్సుయాత్ర అంటూ జనంలోకి వెళ్తున్న తెలుగు తమ్ముళ్లు వారిలో వారే రాళ్లు రువ్వుకుని గ్రూపులుగా విడిపోతున్నారన్నారు. సంక్షేమ పథకాల అమలుతో రాష్ట్రాన్ని శ్రీలంకలా దివాళా తీయిస్తున్నారని గగ్గోలు పెట్టిన చంద్రబాబు.. ఇప్పుడు అధికారంలోకి రావడం కోసం జగనన్న పథకాలను, కర్ణాటకలో కాంగ్రెస్ హామీలను కాపీ కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల చంద్రబాబును ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఎవరు నిజం అని అంటే జగనన్నే అని మహిళలు, అన్ని వర్గాల వారూ ముక్త కంఠంతో చెబుతున్నారన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, విద్యార్థులు, బడుగు, బలహీన వర్గాలు 'వన్స్‌మోర్ జగన్' అంటూ మళ్లీ అధికారంలోకి తేవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ – జనసేన ఎన్ని కుయుక్తులు పన్నినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.







బహిరంగ సభా ప్రాంగణం నిండి రోడ్డుపైనే నిలిచిపోయిన ప్రజలు, అభిమానులు ఇచ్చిన నాగలితో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, చిత్రంలో మంత్రి ఉషశ్రీచరణ్, జనంతో కిక్కిరిసిన బహిరంగ సభా ప్రాంగణం

మరో పారిశ్రామిక కిరీటం

- కొడిమి సమీపంలో 426 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్
- వంద ఎకరాల్లో ప్లాస్టిక్ ఇండస్ట్రీ క్లస్టర్ ఏర్పాటుకు సన్నాహాలు

2019-23 మధ్య జిల్లాలో పరిశ్రమల ఏర్పాటు ఇలా	
లార్జ్-మెగా ఇండస్ట్రీస్	02
పెట్టుబడులు	రూ.791.8 కోట్లు
ఉద్యోగావకాశాలు	526
ఎంఎస్ఎంఈలు	7,540
పెట్టుబడులు	రూ.749.25
ఉద్యోగావకాశాలు	52,629
పీఎంఈజీపీ యూనిట్లు	157
మార్జిన్ మనీ విడుదల	రూ.4.27 కోట్లు
ఉద్యోగాలు	387

సాక్షి ప్రతినిధి, అనంతపురం: పారిశ్రామిక రంగంలో పరుగులు పెడుతున్న అనంతపురం జిల్లా ఒడిలో మరో మణిహారం వచ్చి చేరుతోంది. సింగిల్ డెస్క్ పాలసీతో వేలాది మంది ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్న తరుణంలో ఏపీఐఐసీ జిల్లాకేంద్రానికి అత్యంత సమీపంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. త్వరలో వందలాది పరిశ్రమలు ఇక్కడ కొలువుదీరనున్నాయి. ఇప్పటికే స్టీలు ఫ్యాక్టరీ, సిమెంటు ఫ్యాక్టరీలతో వేలాదిమంది మంది ఉపాధి పొందుతున్నారు. తాజాగా ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్‌తో యువతకు, కార్మికులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయి.

426 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు..

అనంతపురం జిల్లా కొడిమి సమీపంలో 426 ఎకరాల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటు కానుంది. నగరానికి కేవలం 17 కిలోమీటర్ల దూరంలోనే పరిశ్రమలు రానున్నాయి. 2016లో అప్పటి ప్రభుత్వం జీఓ ఇచ్చినా భూమిని మాత్రం స్వాధీనం చేసుకోలేదు. దీంతో నాలుగేళ్లు ఒక్క అంకుర సంస్థ కూడా ఏర్పాటు కాలేదు. కొన్ని నెలల క్రితమే ఏపీఐఐసీ ఎకరా రూ.1.50 లక్షలతో 426 ఎకరాల ప్రభుత్వ భూమిని సొంతం చేసుకుంది. పరిశ్రమల ఏర్పాటుకూ చర్యలు తీసుకుంటోంది.

వంద ఎకరాల్లో ప్లాస్టిక్ ఇండస్ట్రీ క్లస్టర్..

జిల్లాకేంద్రానికి సమీపంలో భూములు ఉండటం, రవాణాకు సానుకూలంగా ఉండటంతో పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. తొలుత 100 ఎకరాల్లో ప్లాస్టిక్ పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇచ్చారు. దీనికోసం ప్రత్యేక ప్లాస్టిక్ ఇండస్ట్రీ క్లస్టర్‌కు రూపకల్పన చేశారు. మిగిలిన 326 ఎకరాల్లో పలు రకాల పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇవ్వనున్నారు. త్వరలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.

మంచి కంపెనీలు రాబోతున్నాయి

కొడిమి పారిశ్రామిక వాడకు మంచి కంపెనీలు తెచ్చేందుకు యత్నిస్తున్నాం. ఇప్పటికే ప్లాస్టిక్ పరిశ్రమలు వచ్చాయి. కంపెనీల ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. శ్రీ సత్యసాయి జిల్లా తరహాలోనే అనంతలోనూ పరిశ్రమలు పెద్ద సంఖ్యలో ఏర్పాటు కానున్నాయి. – మెట్టు గోవిందరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్

10th / ఇంటర్ ఫెయిల్
శేఖర్ కోచింగ్ సెంటర్
C/o. PRK జూనియర్ కాలేజ్
3వ రోడ్డు, Opp. G.R. ఫంక్షన్ హాల్, ATP
9440045441 హాస్టల్ కలదు
Open 10th, INTER / DEGREE కలదు

BANK SSC
CLERKS/POs CGL/CHSL
NEW BATCH: 10-JULY-2023 @ 10 AM & 3 PM
Sreedhar's
COLLEGE FOR COMPETITIVE EXAMS
ANANTAPUR Ph: 08554-241007 Cell: 9849397279

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అనంతపురం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 9346917084 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రాయదుర్గం	రూ. 630/-	గుంతకల్	రూ. 785/-
కళ్యాణదుర్గం	రూ. 475/-	ఉరవకొండ	రూ. 730/-
సింగనమల	రూ. 845/-	రాప్తాడు	రూ. 700/-
అనంతపురము అర్బన్	రూ. 790/-	తాడిపత్రి	రూ. 725/-

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

సీఎం పర్యటన సైడ్‌లైట్స్

కళ్యాణదుర్గం రూరల్:
- కళ్యాణదుర్గంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు అపూర్వ స్పందన లభించింది.
- ఉదయం 10.50 గంటలకు పుట్టపర్తి నుంచి హెలీకాప్టర్‌లో కళ్యాణదుర్గానికి సీఎం చేరుకున్నారు.
- సీఎంతో పాటు హెలికాప్టర్‌లో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాకాని గోవర్ధన్‌రెడ్డి వచ్చారు.
- హెలీప్యాడ్ వద్ద మంత్రి కేవీ ఉషశ్రీ చరణ్, వ్యవసాయ శాఖ కమిషనర్ హరికిరణ్, కలెక్టర్ గౌతమి, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు.
- హెలీప్యాడ్ వద్ద నుంచి సభాస్థలి వరకూ రోడ్డుకిరువైపులా బారులు తీరిన ప్రజలకు ప్రత్యేక వాహనం నుంచే సీఎం అభివాదం చేస్తూ ముందుకు సాగారు.
- 11.29 గంటలకు సభాస్థలికి చేరుకున్నారు.
- 11.34 గంటలకు రైతులతో ముచ్చటించారు.
- అగ్రి ల్యాబ్‌లు, బహుళ ప్రయోజన గోదాముల శిలాఫలకాలను ఆవిష్కరించారు.
- వేదికపై ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతుండగా 'జై జగన్.... జై జై జగన్' అంటూ నినాదాలతో ప్రజలు హోరెత్తించారు.
- సభా ప్రాంగణం ఉదయం 10.30 గంటలకే ప్రజలతో నిండిపోయింది. ప్రాంగణం బయట మూడింతలుగా ప్రజలు నిలబడి ఉన్నారు.
- సభా ప్రాంగణంలో అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.
- సభా ప్రాంగణానికి వచ్చిన ప్రజలకు మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ ప్రత్యేకంగా ప్యాక్ చేయించిన స్నాక్స్ బాక్సులను అందజేశారు.
- నాగలి పట్టుకుని ఉన్న సీఎం వైఎస్ జగన్ చిత్రమున్న వస్త్రాన్ని జిల్లా యంత్రాంగం తరఫున కలెక్టర్ గౌతమి, జేసీ కేతన్ గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి బహూకరించారు.
- తలపాగా, నాగలితో సీఎంను రైతులు సత్కరించారు.
- అంగన్‌వాడీ సిబ్బందికి యూనిఫాం, 3–6 వయసు పిల్లలకు కిట్లను సీఎం పంపిణీ చేశారు.
- మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి నాగలిని బహూకరించారు.
- కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని జెడ్పీటీసీ సభ్యులు ప్రత్యేకంగా ఇత్తడితో చేయించిన ఆవు విగ్రహాన్ని సీఎంకు బహూకరించారు.
- మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ, ఎంపీపీ మారుతమ్మ దంపతులు సీఎంను కలసి ఆశీర్వాదం తీసుకున్నారు.
- సీఎం వైఎస్ జగన్ మధ్యాహ్నం 1.45 గంటలకు సభా ప్రాంగణం నుంచి హెలీప్యాడ్‌కు బయలుదేరారు.
- 2.10 గంటలకు హెలీప్యాడ్‌కు చేరుకుని అక్కడే గంట పాటు పార్టీ ముఖ్యులతో మాట్లాడారు.
- 3.30 గంటలకు హెలీకాప్టర్‌లో వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయకు బయలుదేరి వెళ్లారు.


వేదికపై నుంచి ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్ (చిత్రంలో) ఆసీనులైన మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు

అభిమాన సంబరం

రైతు దినోత్సవం నాడు కళ్యాణదుర్గం జనసంద్రమైంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికేందుకు ఊరూవాడ ఏకమై కదిలి వచ్చారు. వయో భేదం లేకుండా చిన్నాపెద్దా చిందేశారు. ఈలలు, చప్పట్లతో హోరెత్తించారు. నిర్ణీత సమయం కంటే ముందే కళ్యాణదుర్గానికి చేరుకున్న ప్రజలు ఎంతో ఓపికగా సీఎం రాక కోసం వేచి చూశారు. సీఎం కాన్వాయ్ మార్గంలో పూల వర్షం కురిపించారు. అడుగడుగునా జయజయధ్వానాలతో స్వాగతం పలికారు. వేలాదిగా ప్రజలు తరలిరావడంతో సభాస్థలి కిక్కిరిసింది. చోటు లేక పోవడంతో ఆరు బయట రోడ్డుపై నిలబడే సీఎం ప్రసంగం విన్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం



పుష్పగుచ్ఛం ఇస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి, కాపు భారతి

పుష్పగుచ్ఛం అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఎమ్మెల్సీ మంగమ్మను పలకరిస్తున్న సీఎం జగన్

మొక్క అందజేస్తున్న శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



సీఎం జగన్‌కు బొకే అందజేస్తున్న డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ కె.శ్రీనివాసరావు


కేరింతలు కొడుతున్న వృద్ధుడు


పార్టీ జెండాలతో సభకు తరలి వస్తున్న మహిళలు


సీఎం కాన్వాయ్ ప్రయాణించే మార్గంలో బారులు తీరిన ప్రజలు


బస్సు నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్


డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం వైఎస్ జగన్


జిల్లా యంత్రాంగం తరఫున సీఎం వైఎస్ జగన్‌ను సత్కరిస్తున్న కలెక్టర్ గౌతమి, జేసీ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్


అంగన్‌వాడీ కార్యకర్తలకు యూనిఫాం, ఉపకరణాలను అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్


కేకలతో హోరెత్తిస్తున్న విద్యార్థినులు


జగన్ కాన్వాయ్‌పై పూలవర్షం కురిపిస్తున్న దృశ్యం

'అనంత' హృదయాల్లో చెరగని ముద్ర 'వైఎస్సార్'


వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనంత, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ తదితరులు

- ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి

అనంతపురం క్రైం: కరువు పీడిత ప్రాంతాలకు కృష్ణా జలాలను అందజేసి దుర్భిక్షాన్ని పారదోలిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి రూపం ప్రజల హృదయాల్లో చెరగని ముద్రగా నిలిచిపోయిందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కొనియాడారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ... ఎవరైనా సాయం కోరి వెళితే తక్షణమే వైఎస్సార్ స్పందించేవారని గుర్తు చేశారు. రాయలసీమ జిల్లాల్లో కరువును పారదొలేందుకు సాగునీటి ప్రాజెక్టుల సాధనకు సాగించిన పోరాటాల్లో వైఎస్సార్ ముందు వరసలో ఉండేవారన్నారు. అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కృష్ణా జలాలు రాయలసీమ జిల్లాలకు వస్తున్నాయంటే అది వైఎస్సార్ చలవేనన్నారు. అప్పట్లోనే శ్రీరామరెడ్డి ప్రాజెక్టు ద్వారా రూ.700 కోట్లు వెచ్చించి కళ్యాణదుర్గం, రాయదుర్గం మడకశిర ప్రాంతాల ప్రజలకు తాగునీరందించారన్నారు. జన హృదయనేత బాటలోనే ఆయన కుమారుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నడుస్తున్నారన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ.. డాక్టర్ వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర రెడ్డి, వాసంతి సాహిత్య, డీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉమ్మడి మదన్ మోహన్ రెడ్డి, సైఫుల్లాబేగ్, ఎగ్గుల శ్రీనివాసులు, సోమశేఖరరెడ్డి, కృష్ణవేణి, పార్టీ సీనియర్ నేత ఎర్రిస్వామిరెడ్డి, నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, గౌస్‌బేగ్, వేముల నదీం, బలరాం, విజయ సతీష్, రాధాకృష్ణ, ఉష, తదితరులు పాల్గొన్నారు.

జేసీ సోదరులది దొంగ బతుకు

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజం

తాడిపత్రి అర్బన్: జేసీ సోదరులది దొంగ బతుకని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజమెత్తారు. శనివారం తాడిపత్రిలోని పెన్నానది తీరంలో నిర్మించిన నూతన పార్కును ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల్లో ఉనికి కోల్పోవడంతో దిక్కుతోచని జేసీ ప్రభాకరరెడ్డి ఎమ్మెల్యేలను, నాయకులపై ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. తనకు వ్యవసాయం మీద మక్కువని ఖాళీగా ఉన్న సమయాల్లో తన వ్యవసాయ క్షేత్రం కూలీలతో పాటు పనుల్లో పాల్గొంటుంటానని తెలిపారు. అందరి రైతుల మాదిరిగానే తన కుటుంబానికీ పంటల బీమా వచ్చిందన్నారు. జేసీ సోదరుల మాదిరిగా దోచుకోవడం, దాచుకోవడం తనకు తెలియదన్నారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నామంటూ గొప్పలు పోయే ప్రభాకరరెడ్డి ఇప్పటి వరకూ అభివృద్ధికి సంబంధించి ఒక్క టెండర్ కూడా పిలిచిన దాఖలాలు లేవన్నారు. ఇష్టారాజ్యంగా నోరు పారేసుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

చీనీ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయండి

- సీఎం వైఎస్ జగన్‌ను కోరిన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాజశేఖరరెడ్డి

వజ్రకరూరు: జిల్లాలో చీనీ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ టి.రాజశేఖరరెడ్డి విన్నవించారు. ఈ మేరకు రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కళ్యాణదుర్గానికి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌ను ఆయన కలసి వినతి పత్రం అందజేసి, మాట్లాడారు. ఈ ప్రాంత రైతులు రుతు పవనాలు, భూగర్భజలాలు నమ్ముకుని ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని, దీంతో జిల్లా హార్టికల్చర్ హబ్‌గా ఖ్యాతి గాంచిందని గుర్తు చేశారు. జిల్లాలో దాదాపు 1.2లక్షల హెక్టార్లలో ఉద్యాన పంటలు, కూరగాయలు, పూలు, ప్లాంటేషన్ పంటలు సాగులో ఉన్నాయన్నారు. జిల్లాలో ప్రధాన వాణిజ్య పంటగా చీనీకి కొన్నేళ్లుగా వివిధ రకాల తెగుళ్లు సోకి దిగుబడులు తగ్గుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యాన పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా చీనీ రైతులకు లాభదాయకంగా ఉంటుందని వివరించారు. అలాగే అరటి, మామిడి, మిరప పంటలకు ఉచిత పంటల బీమా పథకాన్ని వర్తింపజేయాలని కోరారు.

దిగుబడి ఆధారిత బీమా వర్తింపజేయండి


సీఎం వైఎస్ జగన్‌కు వినతిపత్రం ఇస్తున్న విశ్వ

ఉరవకొండ: దిగుబడి ఆధారిత పంటల బీమాను అమలు చేసి రైతులను ఆదుకోవాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. శనివారం కళ్యాణదుర్గానికి వచ్చిన సీఎం వైఎస్ జగన్‌ను ఆయన కలసి వినతి పత్రం అందజేశారు. జిల్లా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వేరుశనగ, కంది, చిరుధ్యానాల వంటి పంటలకు వాతావరణ ఆధారిత బీమా అమలు చేయడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు. కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమాలో నిబంధనల కారణంగా జిల్లా రైతులకు నష్టం జరుగుతుందని, వాటి సవరణకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని కోరారు. బెళుగుప్ప, శ్రీరంగాపురం, బ్రహ్మణపల్లి, గంగవరం, కోనాపురం చెరువులకు హంద్రీనీవా ద్వారా తక్కువ ఖర్చుతో నీరు ఇచ్చే అవకాశం ఉందని, శీర్పి చెరువు వరకూ ఉన్న కాలువను ఆయా గ్రామాల వరకూ పొడిగించడం వల్ల తక్కువ ఖర్చుతో చెరువులకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. జీడిపల్లి ముంపు బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ కింద పరిహారం, పునరావాసం కల్పించేందుకు ప్రతిపాదిత రూ.87 కోట్లను వెంటనే విడుదల చేయాలని విన్నవించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

DMLT ADMISSIONS
- DMLT (Lab Technician) - 2 years. Paramedical Course. Eligible: Any Inter. SEEDS COLLEGE, ATP. Cell: 9440255034, 8897761840. [A-776770]

B.Tech/B.Pharmacy
- AP EAPCET లో క్వాలిఫై అయితే ఫ్రీ ఎడ్యుకేషన్, క్వాలిఫై కాకుంటే హాస్టల్ ఫీజుతో B.Tech., B..ఫార్మసీ చదివే అవకాశం. Q: ఇంటర్, MPC/Bi.PC. # సంప్ర: జి. మురళీ, 9030661651, ATP. [A-957]

ఒకే సంవత్సరంలో ఇంటర్
- దూరవిద్య ద్వారా 10th to PG, Aposs ద్వారా 10th, ఒకే సం॥లో ఇంటర్, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా డిగ్రీ / పీజీ, శ్రీ సత్యసాయి కోచింగ్ సెంటర్, రాంనగర్, ATP. Cell : 7396397396. [A-948]

PARAMEDICAL
- B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1487]

DISTANCE EDUCATION
- AU, ANU అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఓపెన్ 10th, ఇంటర్, B.A., B.Com., B.Sc (TM / EM) (All Groups), MA, M.Com, M.Sc (All Subjects), MSW, B.L.I.sc, M.L.I.sc & (Regular B.Ed Seats) వివరాలకు డా.బి.మధుసూధన : 83282 79245. [V-6181]

REAL ESTATE

పొలం అమ్మబడును
- పామిడి మండలం, నీలూరు గ్రామములో 4.7 ఎకరాల పొలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి : 93999 65985, 80999 66656. [A-966]

స్థలం అమ్మబడును
- అనంతపురము, రామ్‌నగర్ మెయిన్ రోడ్డులో గణేష్ హోటల్ ప్రక్కన తూర్పు ముఖం గల స్థలం అమ్మబడును. కొలతలు : 30x60. Contact No. 9393733369. [A-7570]

అమ్మకమునకు కలదు
- తిరుపతి జిల్లా ఓజిలి మండలం, ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 94401 83778. [C-1216577]

LAND FOR SALE
- భవిష్యత్తులో మండలం అయ్యే అవకాశం ఉన్న పామిడి మండలం,ఎద్దులపల్లి గ్రామంలో, వజ్రకరూరు-గుంతకల్ రోడ్డుకు 100మీటర్ల దూరంలో పెన్నా ఉత్తర కాలువకు సమీపంలో ఉన్న 2.35 ఎకరాల పొలం అమ్మబడును. ఫోన్ : 8341562681 [H-780895]

LEASE / RENT
- రాప్తాడు హైవేపై హోటల్ మరియు ఫ్రూట్ బిజినెస్ నడుపుకోదలచినవారు సంప్రదించండి. సెల్ : 8454009800 [A-776776]

RENT / SEAL
- శిల్ప లేపాక్షినగర్ SK యూనివర్శిటీ రోడ్డు, అనంతపురము, వుడ్ వర్క్ కలిగిన డూప్లెక్స్ ఇల్లు అద్దెకు / అమ్మకానికి కలదు. ఫోన్:9381384041 [HA-3216]

TOLET
- అనంతపురము, కళ్యాణదుర్గం మెయిన్ రోడ్డుకు St. యాన్స్ స్కూల్ ఎదుట 2 షాపులు అద్దెకు కలవు. వాటర్ ప్లాంట్, జూస్ / టీ పాయింట్ మొ॥లగు వాటికి అద్దెకు ఇవ్వబడును. సెల్ : 6281267589. [A-1163]
- ATP, రామ్‌నగర్ ఎక్స్‌టెన్షన్, యాదవ కళ్యాణమండపం వెనుక, 1వ లైన్‌లో 2 BHK - 2 ఇల్లు, 1st ఫ్లోర్ నందు బాడుగకు కలవు. సెల్ : 9885752762. [A-776775]
- అనంతపురం, రుద్రంపేటలో బెస్ట్‌కేర్ హాస్పిటల్ ఎదురుగా 1 BHK ఇల్లు, నీటి వసతితో అద్దెకు కలదు. సంప్ర. సెల్ : 9900498485. [A-776761]

విల్లాస్ - బాడుగకు
- TOLET : ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్మించబడిన ప్రముఖ రేణుక గేటెడ్ కమ్యూనిటీ నందు అన్ని వసతులతో, కొన్ని విల్లాస్‌లు ఖాళీగా ఉన్నవి. సంప్ర : 9000856501, ATP. [A-952]

2BHK HOUSE FOR SALE
- అనంతపురములో KLD రోడ్డు, బాలాజీ విల్లాస్ ఎంట్రన్స్ ఎదురుగా, 2.75 సెంట్లలో తూర్పు ఫేస్ డబుల్ బెడ్‌రూమ్, కార్ పార్కింగ్ గల కొత్త ఇల్లు అమ్మబడును. (68 లక్షలు) 7013588435. [A-776724]

PLOT FOR SALE
- అనంతపురం టౌన్‌కు దగ్గర్లో, బ్రాహ్మణపల్లి వద్ద, స్కంద వెంచర్ నందు, సాయికుటీర్ - A బ్లాక్ నందు ప్లాట్ నెం. 127, సౌత్+వెస్ట్ కార్నర్ ప్లాటు, మొత్తం 4.5 సెంట్లు అమ్మకమునకు కలదు. డైరెక్ట్‌గా సంప్ర॥ 7989224554. [A-965]
- అనంతపురం, రాచనపల్లి గ్రామం, పొలం సర్వే నం. 137/3, 137/4, 137/5, 137/7, భ్రమరాంబ మల్లిఖార్జున కాలనీ ప్లాట్ నం. 160, 161, (8సెంట్లు) బళ్ళారి రోడ్డు సమీపంలోగలవి. Brokers Excuse. ఫోన్ : 9010464131 [H-781347]

FLATS FOR SALE
- Rajahamsa Kingdom Apartment, 3rd Floor, Area 1400 Sqft East Face, 3 Bed Room, Shirdi Sai Nagar, Besides APSRTC Busstand, +91 824-7714650. [T-4429]

తక్కువ ధరల్లో ప్లాట్లు
- అనంతపురము నుంచి అమరావతి హైవేకి కేవలం 19.5 కి.మీ., సెంటు కేవలం ఒకటిన్నర లక్ష మాత్రమే ఇందులో డెవలప్‌మెంట్స్ 30 ఫీట్ (అడుగుల) తారు రోడ్డు, ల్యాండ్ కన్వర్షన్, మంచి వాతావరణం, మీ పిల్లల భవిష్యత్తుకు మంచి పెట్టుబడి, భూమిపై పెట్టుబడి ఎప్పటికైనా మంచి రాబడి. (కొన్ని ప్లాట్లే ఉన్నాయి. సైట్ విజిట్ కోసం మీకు కారు సౌకర్యం కూడా కలదు.) Contact : 9396205666. [A-936]

SERVICES

శుభవాస్తు
- ధన, కనక, ఐశ్వర్యము, సంతానం ఆరోగ్యం, వ్యాపార అభివృద్ధికి, పాత ఇంట్లో మార్పులు, కొత్త ఇల్లు కట్టుటకు, ఇల్ల స్థలాలకు వాస్తు చెప్పబడును. 9701436545. [A-776764]

ASTROLOGY
- శ్రీ శిగుభూరు జ్యోతిష్యాలయం పండిట్: కిరణ్ శాస్త్రి, బేతల చౌడేశ్వరి కేరళ భగవతి ఆరాధన, విద్య, ఉద్యోగం, భార్యాభర్తల గొడవలు, లాభనష్టాలు, స్త్రీ/పురుషుల ప్రేమ వివాహం, కోర్టు కేసులు 5 రోజులలో ఫోన్ ద్వారా పరిష్కారం. ఫోన్ : 9148299612 [HA-9966]

BUSINESS OFFER
- మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము. ఫోన్ : 9092692403 [HA-134]

WANTED
- అనంతపుములో బళ్ళారి రోడ్డు నందు టైల్స్ షాప్ నందు పనిచేయుటకు Inter / Degree (Pass / Fail) అర్హత కలిగిన పురుష అభ్యర్థులు కావలయును. సెల్ : 9100585614 [A-1162]
- MSS బాలాజి రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత : ఇంటర్ / డిగ్రీ, సంప్ర : 8790129499. [A-968]
- ప్రముఖ కంపెనీ యొక్క ఫార్మర్స్ ప్రోగ్రామ్ చేయుటకు ఫీల్డ్ ఎంప్లాయీస్ కావలెను. & కంపెనీ మండలాల వారీగా ఫ్రాంచైజెస్ కోసం. సంప్ర : 8125983546. [A-776773]
- నేషనల్ కిచెన్‌వేర్ కంపెనీ నందు డోర్ టు డోర్ సేల్స్ చేయుటకు 10th, ఇంటర్ (P/F) చదివి, ఖాళీగా ఉన్న 30 సం॥లోపు యువతీయువకులు కావలెను. సంప్ర : 9177697533. [A-776774]
- ట్రాక్టర్ డ్రైవర్ కావలెను. గార్లదిన్నె తోటలో పనిచేయుటకు, టిల్లర్ వేయుటకు రూము, కరెంట్, భోజన వసతి కలదు. సింగిల్ / ఫ్యామిలీ కావలెను. జీతం : 14,000/-. సెల్ : 7801011377. [A-964]
- అనంతపురం నందు HP గ్యాస్ లారీలు నడుపుటకు HMV లైసెన్స్ కలిగిన హజాదస్ డ్రైవర్లు కావలెను. నెలకు 20 వేల-30 వేల పైన (జీతం+ బత్తె) 9515151065, 7780715154. [L-798744]
- TTD నందు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ Staff కావలెను, జీతం: 10,000 + PF + ESI + Bus Pass, M/F, Age: 45 లోపు, 7997945161, 8297797197. [T-4425]
- Urgent Requirement for Newly Started Recovery Company, For Male Staff only, Q: Degree, A: Below 35yrs, Work-Bank Work, ✆ 63053 52979. [T-731]
- సాయిరూప ఆటో ఫైనాన్స్, అనంతపురం, కదిరి నందు పనిచేయుటకు అనుభవం గల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98859 99915, 77999 77135. [T-4421]
- సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనంతపురము జిల్లాలో PVC పైప్స్ & ఫిట్టింగ్స్, శానిటరీవేర్ ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు 1 సం॥ అనుభవం కలిగిన 30 సం॥లోపు వయస్సు కలిగిన యువకులు కావలెను. అర్హతకు తగ్గ జీతంతో పాటు TA & DA ఇవ్వబడును. Cont : 9652373785. [A-967]
- పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788703]
- హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ:18K. హైదరాబాద్ Ph: 9640258899, విజయవాడ Ph:9640648899 [H-189305]
- షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-11279]
- గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]
- మా యొక్క ప్రముఖ సంస్థకు మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221332]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత ! స్పందన కొండంత !!

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నిచర్స్, ఆటోమొబైల్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

4 లైన్లు రూ॥ 270/-
అదనపు లైను రూ॥ 60/-
(GST 5% అదనం)
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

ANANTHAPURAMU : 9010567770, 9492288307, 9010588846, 9243295650
DHARMAVARAM : 9912220726, 9912220727
HINDUPUR : 9912220723, 9705346587
GUNTAKAL : 9010223701
TADIPATRI : 9912220722
MADAKASIRA : 9010200238
KADIRI : 9010593486
RAYADURG : 9010470185

క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో లలితా సహస్రనామ హోమం



లలితా హోమాన్ని నిర్వహిస్తున్న రుత్వికులు

అనంతపురం కల్చరల్: శృంగేరీ శారదా శంకర మఠం ఆధ్వర్యంలోని పాతూరు దత్తాత్రేయ స్వామి ఆలయం వేదమంత్రాలతో శనివారం ప్రతిధ్వనించింది. మహిళలు లలితా సహస్రనామాలను సామూహికంగా ఉచ్చరిస్తూ అమ్మవారి నామాలతో ఆలయాన్ని మార్మోగించారు. లోక కల్యాణార్థం లలితాహోమాన్ని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రుత్వికులు 1000 కమలాలు, సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.

అనంత చిన్నారుల నృత్యహేల



ప్రశంసాపత్రాలందుకుంటున్న చిన్నారులు

అనంతపురం కల్చరల్: నగరానికి చెందిన శ్రీ అరవింద నృత్య కళానిలయం చిన్నారులు మరోసారి నాట్య విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తమిళనాడులోని శ్రీపురం గోల్డెన్ టెంపుల్ వేదికగా పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన చిన్నారులు అమ్మవారి సమక్షంలో శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించారు. అరవింద నృత్యకళా నిలయం సురేష్ డాన్స్‌మాస్టర్ శిష్యబృందం అరంగేట్రంతో అన్నమయ్య సంకీర్తనలు, త్యాగయ్య కృతులపై అద్భుత అభినయంతో అలరించారు.

అనంత రచయితలతో కొత్త కథాన్వేషణ



ప్రసిద్ధ రచయిత శాంతినారాయణ పుస్తకాలు అందుకుంటున్న సినీనటులు

అనంతపురం కల్చరల్: సరికొత్త కథాన్వేషణ కోసం పలు ప్రాంతాలకు వెళ్తున్న బలగం సినిమా యూనిట్ సభ్యులు శనివారం జిల్లాలోని ప్రసిద్ధ రచయితలను కలుసుకొని వారితో చర్చించారు. తెలంగాణాకు చెందిన సుప్రసిద్ధ రచయిత పెద్దింటి అశోక్‌కుమార్, బలగం కోడైరెక్టర్ నాగరాజు, సినీ నటుడు, బలగం డైరెక్టర్ వేణు నగరానికొచ్చి ప్రముఖ రచయితలు డాక్టర్ శాంతినారాయణ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, బండి నారాయణ స్వామి తదితరుల ఇళ్లకు వెళ్లి వారితో అనుభవాలను పంచుకున్నారు. డాక్టర్ శాంతినారాయణ రాసిన బతుకు బంతి, ముడి, సీమ అస్తిత్వం పుస్తకాలను వారు అందుకున్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి: స్థానిక మండల కేంద్రంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. బసంపల్లిలో పని చేస్తున్న బాబయ్య, సీకేపల్లి కృష్ణ మోహన్‌లు బదిలీపై వెళ్లారు. వీరిని ఏపీటీఎఫ్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు నాగభూషణ, శివయ్య, ఓబిలేసు, శంకరనారాయణ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి గాయాలు

గుత్తి రూరల్: మండలంలోని బాచుపల్లి గ్రామ శివారులో శనివారం బైక్‌పై నుంచి పడి ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. బాచుపల్లి గ్రామానికి చెందిన గణేష్ పని నిమిత్తం గ్రామ శివారులోని బాట సుంకలమ్మ ఆలయం వద్దకు వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని తిరిగి వెళ్తుండగా గ్రామ శివారులో మలుపు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన గణేష్‌ను వెంటనే గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని పుట్లూరు రైల్వే ట్రాక్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఓ యువకుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగు చూసింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు..జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అంతు రామ్(20) 20 రోజుల కిందట కూలీ పని చేసుకునేందుకు ఇక్కడి వచ్చాడు. శుక్రవారం అర్ధరాత్రి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

చెరగని సంతకం..వైఎస్సార్

- జేఎన్‌టీయూఏ వీసీ రంగ జనార్దన్

అనంతపురం: పేద విద్యార్థుల ఉన్నత చదువుకు డాక్టర్ వైఎస్సార్ ఎంతో కృషి చేశారని, ప్రతి ఒక్కరి హృదయాల్లో చెరగని సంతకంలా నిలిచిపోయారని జేఎన్‌టీయూ అనంతపురం వీసీ జింకా రంగజనార్దన అన్నారు. శనివారం జేఎన్‌టీయూ అనంతపురంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి హయాంలోనే జేఎన్‌టీయూ అనంతపురం వర్సిటీ ఏర్పాటు అయిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శశిధర్, ఎవాల్యుయేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఇ.కేశవరెడ్డి, ప్రొఫెసర్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్లు సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఎస్కేయూలో..: వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఎస్కేయూలో 50 కేజీల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమానికి వీసీ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ రెక్టర్ ప్రొఫెసర్ ఎ.మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చుక్కలూరు సుధీర్‌రెడ్డి, ప్రొఫెసర్ శంకర్‌నాయక్, బోధనేతర సంఘం మాజీ అధ్యక్షుడు టి.పురుషోత్తంరెడ్డి, అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, కార్యదర్శి శాంతలింగం, రాము, రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు హేమంత్‌కుమార్, బీడల జయచంద్రారెడ్డి, శివ, తేజేశ్వర్‌రెడ్డి, కిరణ్, యశ్వంత్, వాసు, రాకేష్, హరినాథ్‌రెడ్డి, అనిల్, ఎస్ఎస్‌యూఐ అధికార ప్రతినిధి పులిరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళి

అనంతపురం క్రైం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని జెడ్పీ కార్యాలయ ఆవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, తదితరులు పూలమాల వేసి శనివారం నివాళులర్పించారు. జోహార్ వైఎస్సార్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మాజీ ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ పామిడి వీరాంజనేయులు, కార్పొరేటర్లు కమల్ భూషణ్, శ్రీనివాసులు, దుర్గాదేవి, ఇస్సాక్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేశారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ హేమలత, కన్వీనర్ బాలపోతన్న, యూత్ కన్వీనర్ గూలి కొండారెడ్డి, నాయకులు చెన్నారెడ్డి, జయరామిరెడ్డి, తైదుల శివారెడ్డి, వెంకట్రాముడు, నాగభూషణంరెడ్డి, ఫణిరెడ్డి, నాగరాజు, రామాంజి, సంజన్న బుషిరెడ్డి, శ్రీరామ్, వెంకట్రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనగానపల్లి: రైతు బాంధవుడు మహానేత వైఎస్సార్ అని నాయకులు, రైతులు కొనియాడారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. మామిళ్లపల్లి గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్ర, అంకే తిరుపాలు, విజయ్‌కుమార్‌రెడ్డి, నాగప్ప, నాగిరెడ్డి, గోపాల్, ఓబిలేసు, వై. రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పెదయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, సుధాకర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడు అని వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు అన్నారు. శనివారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన రాప్తాడులో వైఎస్సార్ రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

వాడవాడలా వైఎస్సార్ జయంతి.. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.



జిల్లా పరిషత్ ఆవరణలోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆర్టీసీ డిపోలో వైఎస్ జయంతి

అనంతపురం: స్థానిక ఆర్టీసీ డిపోలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అందరి గుండెల్లో నిలిచారన్నారు. రీజినల్ సెక్రటరీ గోపాల్, రీజనల్ చైర్మన్ డీఆర్ అంజనేయులు, రీజనల్ ట్రెజరర్ వైసీఎస్ రెడ్డి, జోనల్ కమిటీ మెంబర్ ఎస్ఆర్ నాయక్, డిపో ప్రెసిడెంట్ వెంకటేష్, డిపో సెక్రటరీ సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాప్తాడురూరల్: వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం నివాళి అర్పించారు. నగరంలోని వైఎస్ విగ్రహానికి వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కె. ఓబుళపతి, నాయకులు ఆర్. సురేష్ కుమార్, పీజేవీ భాస్కర్ రెడ్డి, ఎస్. అల్తాఫ్ హుస్సేన్, నాగరాజు పూలమాలలు వేశారు. ఓబుళపతి మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాల సాధన కోసమే వైఎస్సార్‌టీఎఫ్ ఏర్పాటు చేశామన్నారు.



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు



ఆత్మకూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రాప్తాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పీటీడీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు



ఎస్కేయూలో వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వీసీ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి నాయకులు



వైఎస్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు



వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జేఎన్‌టీయూ అనంతపురం వీసీ రంగజనార్దన

సెలవులో జీజీహెచ్ సూపరింటెండెంట్

అనంతపురం క్రైం: ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు వారం రోజుల పాటు వ్యక్తిగత సెలవుపై వెళ్లారు. ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు సెలవులో ఉన్నారు. అంత వరకు సర్జికల్ విభాగాధిపతి డాక్టర్ రామస్వామి నాయక్ సూపరింటెండెంట్‌గా వ్యవహరించనున్నారు.

బంగారు గొలుసు అపహరణ

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: స్థానిక చంద్రా హాస్పిటల్ సమీపంలో నడిచి వెళ్తున్న వృద్ధురాలు సుగుణమ్మ మెడలోని బంగారు గొలుసును స్నాచర్లు శనివారం ఉదయం లాక్కెళ్లారు. వాకింగ్ వచ్చిన వృద్ధురాలిని ఇద్దరు యువకులు మాటల్లో పెట్టి గొలుసు లాక్కొని గుత్తి రోడ్డు వైపుగా వెళ్లారు. సమీపంలోని సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. దొంగల ఆనవాళ్లను బట్టి వారి ఆటకట్టిస్తామని సీఐ కత్తి శ్రీనివాసులు, రెడ్డెప్ప తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

గుంతల రోడ్లకు ప్యాచ్ వర్కులు

అనంతపురం క్రైం: నగరంలోని వివిధ డివిజన్ల పరిధిలోని రోడ్లకు ప్యాచ్ వర్కులు చేయిస్తున్నారు. శనివారం ఆదర్శనగర్, సెవెన్‌హిల్స్ కాలనీ, హౌసింగ్ బోర్డు ప్రాంతాల్లో ప్యాచ్ వర్కులు ప్రారంభమయ్యాయి. ఇన్‌చార్జ్ ఈఈ చంద్రశేఖర్, ఏఈ బాబావలి ప్యాచ్‌వర్కులను పర్యవేక్షించారు. ఇప్పటికే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లు, కాలువ పనులు జరుగుతున్నాయి. సాధారణ నిధులు రూ.10 లక్షలతో ప్యాచ్ వర్కులు చేస్తున్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో మొత్తం 599 గుంతలు అధికారులు గుర్తించారు.

ట్రాక్టర్ కింద పడి మహిళ మృతి

రాప్తాడు: మండలంలోని బుక్కచెర్ల వద్ద ట్రాక్టర్ కింద పడి మంగమ్మ (48) శనివారం మృతిచెందింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. అనంతపురానికి చెందిన షెక్షావలి అనే రైతు బుక్కచెర్ల వద్ద 12 ఎకరాల్లో చీనీపంట సాగు చేశాడు. శనివారం చీనీకాయలు కోసేందుకు బుక్కచెర్లకు చెందిన దాదాపు 10 మంది కూలీలు వచ్చారు. చీనీ కాయలు కోస్తుండగా షెక్షావలి మినీ ట్రాక్టర్‌తో చీనీచెట్ల మధ్యలో ఉన్న కలుపు తొలగిస్తున్నాడు. చీనీ చెట్ల కింద మంగమ్మ చీనీకాయలు కోస్తుండగా గమనించని షెక్షావలి ఒక్కసారిగా ట్రాక్టర్‌ను ఆమె మీదకు పోనిచ్చాడు. దీంతో మంగమ్మ అపస్మారక స్థితిలో పడింది. వెంటనే ఆమెను 108 వాహనం ద్వారా అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించగా, అప్పటికే మంగమ్మ మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. మృతురాలికి భర్త గోపాల్, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఖాకీల్లో పోకిరీలు

- లైంగిక వేధింపులతో ఇబ్బందులు
- పెరుగుతున్న బాధితులు

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: పోలీసు శాఖలో కొందరు సిబ్బంది పోకిరీలుగా ప్రవర్తిస్తున్నారు. అమ్మాయిలపై అఘాయిత్యాలకు తెగబడుతున్నారు. బాధితులు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులు తమ సొంత శాఖలోని సిబ్బందిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త తీసుకుంటున్నారు. నగరంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ రమేష్ తన ఇంట్లో పనిచేస్తున్న బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. బాధితురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో నాలుగు రోజుల క్రితం కానిస్టేబుల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు.

ఒంటరి మహిళపై తుంటరి చేష్టలు

పోలీసు శిక్షణ కళాశాల (పీటీసీ) కానిస్టేబుల్ సునీల్ తన ఇంట్లో పాచిపనికి వచ్చే మహిళపై కన్నేశాడు. ఐదు నెలల క్రితం భర్త ఇంటినుంచి వెళ్లిపోవడంతో బిడ్డతో కలిసి నివసిస్తోంది. పొట్టకూటి కోసం పాచి పనికి వచ్చిన మహిళను లొంగదీసుకునేందుకు ఆమె ఎటు వెళితే అటు అనుసరిస్తూ ఇబ్బంది పెడుతున్నాడు. వెకిలి చేష్టలు, అభ్యంతరక మాటలతో మానసికంగా హింసిస్తున్నాడు. వేధింపులు భరించలేక బాధితురాలు «స్పందన»లో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసింది. ఎస్పీ ఆదేశాలతో టూటౌన్ పోలీస్‌స్టేషన్ అధికారులు సదరు కానిస్టేబుల్‌ను పిలిపించి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించినట్లు తెలిసింది. తాజాగా ఈ కేసులో అతనికి అనుకూలంగా చార్జ్‌షీటు కూడా వేశారని సమాచారం.

నాలుగేళ్లుగా నరకయాతన

వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఓ యువతి తనను ఓ పోలీసు వేధిస్తున్నాడని, నాలుగేళ్లుగా నరకయాతన అనుభవిస్తున్నానని ఫిర్యాదు చేసింది. రాత్రివేళ ఫోన్ చేసి వేధిస్తున్నాడని ఆధారాలు సైతం చూపించింది. స్టేషన్ అధికారులు సదరు పోలీసును పిలిపించి యువతితో రాజీ కుదిర్చారు. యువతి జోలికి వెళ్లరాదని చెప్పి పంపించేశారు. పోకిరీ చేష్టలతో చెడ్డపేరు తెస్తున్న పోలీసులపై ఉన్నతాధికారులు కఠినంగా వ్యవహరించాలని మహిళలు కోరుతున్నారు.

ఘనంగా ఏడు శనివారాల వ్రతం



ఏడు శనివారాల వ్రతంలో పాల్గొన్న మహిళలు

తాడిపత్రి అర్బన్: పట్టణంలోని చింతల వెంకటరమణస్వామి ఆలయంలో ఏడు శనివారాల వ్రతాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళీబట్టార్ నేతృత్వంలో మహిళలు సామూహిక వ్రతం ఆచరించారు. ఈసందర్భంగా ఆలయంలోని ప్రధాన ఆది దేవతలైన లక్ష్మీ సహిత చింతల వెంకటరమణస్వామికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతంలో పాల్గొన్న మహిళలకు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు బాణా నాగేశ్వర్‌రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

సీఎం వైఎస్ జగన్‌కు ఘన స్వాగతం



సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శాలువా కప్పుతున్న బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్

అనంతపురం క్రైం: కళ్యాణదుర్గంలో జరిగిన రైతు దినోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని హెలీప్యాడ్ వద్ద వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలు కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సీఎంను కలిసిన వారిలో అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యయన కమిటీ సభ్యులు పెన్నోబులేసు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి విన్నవించారు.



సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యయన కమిటీ సభ్యుడు పెన్నోబులేసు

అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్ నిర్వహణ



ఆర్టీసీ బస్టాండ్‌లో ఫ్యాన్లు ఉన్నా తిరగని దృశ్యం

అనంతపురం సెంట్రల్: అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ పరిశుభ్రతకు ప్రభుత్వం నెలకు రూ.లక్షల్లో నిధులు మంజూరు చేస్తోంది. అయినా అధికారులు ఆర్టీసీ బస్టాండ్ పరిశుభ్రతపై దృష్టిసారించలేదు. రోజూ సగటున 40 వేల నుంచి 45 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అతిపెద్ద బస్టాండ్. మౌలిక సదుపాయాలు కల్పన, పరిశుభ్రత విషయంలో అధికారులు పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేట్ కాంట్రాక్టర్‌తో బస్టాండ్ నిర్వహణపై ఆర్టీసీ అధికారులు ప్రశ్నించలేకపోతున్నారు. అయితే బస్టాండ్ నిర్వహణ బాధ్యత డిపో మేనేజర్ పై ఉంటుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. కాంట్రాక్టర్‌తో లోపాయికారి ఒప్పందాలతో నిర్వహణ గాలికొదిలేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫ్యాన్లు పనిచేయలేదు. ప్రయాణికుల మధ్యలో కుక్కలు తచ్చాడుతున్నాయి. ఇక బస్టాండ్‌లో వ్యాపారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. పార్కింగ్ స్థలాలను, ప్రయాణికులు నడిచేందుకు వీలుగా ఉండే దారిని సైతం ఆక్రమించేశారు. మరుగుదొడ్లు దుర్వాసన వస్తున్నాయి.



వాహనాల పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించి హోటల్ నడుపుతున్న నిర్వాహకుడు



బస్టాండ్ నుంచి బయటకు వెళ్లే మార్గంలో చెత్త దిబ్బ

నెట్టికంటుడికి వెండితట్ట బహూకరణ

గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానానికి శనివారం అదే గ్రామానికి చెందిన కరణం అనిల్‌కుమార్, హరిత దంపతులు 1.5 కిలోల వెండి తట్ట, వెండి చెంబును బహూకరించారు. ఈసందర్భంగా దాతల కుటుంబ సభ్యుల పేరున ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆశ ఆస్పత్రిలో అద్దె వివాదం

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: ఆశ ఆస్పత్రి యాజమాన్యం అద్దె చెల్లించలేదని స్థలం యజమాని ఘర్షణకు దిగాడు. శనివారం ఉదయం 8 గంటల సమయంలో పది మందితో కలిసి వచ్చి ఆస్పత్రి బోర్డులు తొలగించి, ప్రధాన ద్వారానికి అడ్డుగా కంకర తోలించాడు. దీంతో ఆస్పత్రి మేనేజ్‌మెంట్ సిబ్బంది స్థలం యజమానితో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. ఆస్పత్రికి అద్దె ఏడాదిగా చెల్లించకుండా డాక్టర్ సోమయాజులు తప్పించుకుతిరుగుతున్నాడని స్థలం యజమాని రామయ్య తెలిపాడు. ఆయన్ను కలిసేందుకు వెళితే నా అనుమతి లేకుండా చాంబర్‌లోకి ఎలా వస్తావని బెదిరిస్తున్నాడని యజమాని వాపోయాడు. ఏడాదిగా రూ.45 లక్షలు అద్దె బకాయి పెట్టి, మా సంతకాలను ఫోర్జరీ చేసి ఫైర్, జిల్లా ఆరోగ్యశాఖ అధికారుల అనుమతులతో ఆస్పత్రిని నడుపుతున్నాడని చెప్పారు. దీంతో అతనిపై ఫోర్జరీ కేసు పెట్టామన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

కనగానపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం దాతల సహకారంతో కడప పుష్పగిరి కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ మండల యూత్ కన్వీనర్ అంకే అశోక్ తన తల్లి అంకే పుల్లమ్మ జ్ఞాపకార్థం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

యాడికి: రాయలచెరువులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఏఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాలు.. మండల కేంద్రానికి చెందిన రంగన్న కుమారుడు చంద్రశేఖర్ తన బైక్‌పై గుత్తి నుంచి యాడికికి బయలుదేరాడు. రాయలచెరువులోని గుత్తి రహదారిపై మలుపు వద్ద బైక్, తాడిపత్రి నుంచి వస్తున్న స్కార్పియో వాహనం ఢీకొన్నాయి. ఘటనలో చంద్రశేఖర్ కాళ్లు, తలకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఏఎస్ఐ ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రుడిని 108 ద్వారా గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనంతపురము డివిజన్
9912220719, 9912220732, 9912220724, 9010223702, 9010567770, 9010588846, 9912220727